## కుర్మల్‌గూడలో ఘనంగా బోనాలు.. హాజరైన డిప్యూటీ సీఎం



బంగారు మైసమ్మకు పూజలు చేస్తున్న డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడలో ఆదివారం స్థానికులు జరుపుకున్న బోనాల మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. డిప్యూటీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా బాలాపూర్ మండలానికి విచ్చేసిన భట్టికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, స్థానిక బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలతో పాటు పలువురు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సిఎం కుర్మల్‌గూడలోని బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా ఆయన కుర్మల్‌గూడ గ్రామ, కాలనీల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్, రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రంగారెడ్డి జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, నేనావత్ బాలు నాయక్, బంగారి మనోహర్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంగూడలో ఘనంగా పోచమ్మ బోనాలు.. హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్



బోనాలకు హాజరైన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో గ్రామస్తులు 2రోజులుపాటు నిర్వహిస్తున్న బోనాల మహోత్సవంలో భాగంగా తొలి రోజు ఆదివారం జరిగిన పోచమ్మ బోనాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. కేంద్ర మంత్రి వర్గంలో బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా మహేశ్వరం నియోజక వర్గానికి విచ్చేసిన ఆయనకు నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం బండి సంజయ్ చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులకు, కాలనీవాసులకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, రంగారెడ్డి రూరల్ బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, స్థానిక గుర్రంగూడ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ పర్సన్ ఇంఛార్జి జక్కిడి జంగారెడ్డి, కొండా శ్యాం సుందర్‌రెడ్డి, కొండా హేమంత్‌రెడ్డిలతో పాటు పలువురు వివిధ డివిజన్ల బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచిన మనూస్ హెచ్‌హెచ్‌ఓసి



చిన్నారులకు పుస్తకాలు అందజేస్తున్న మనూస్ సంస్థ ప్రతినిధులు

**సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి మనూస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ (మనూస్ హెచ్‌హెచ్‌ఓసి) సంస్థ అండగా నిలిచింది. చంపాపేటకు చెందిన జర్నలిస్టు బి.అశోక్ కుమార్ గత ఏడాది జూన్‌లో అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. అశోక్ భార్య జ్యోతి తన ముగ్గురు పిల్లలు మూడవ తరగతి చదువుతన్న దీక్ష పూర్ణిమ, ఒకటవ తరగతి చదువుతున్న ఆరుష్, ఎల్‌కెజి చదువుతున్న దేవాన్ష్‌లను చదివించుకుంటూ ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో మనూస్ హెచ్‌హెచ్‌ఓసి సంస్థ తరపున దీక్ష పూర్ణిమ, ఆరుష్, దేవాన్ష్‌లకు ఫస్ట్ టర్మ ఫీజు రూ.21,300లు, పుస్తకాల కోసం రూ.14,450లు చెల్లించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు భాస్కర్, మనోజ్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం : బాబు రాజు



మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బాబు రాజు తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమని, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ బుగుడుల బాబు రాజు పేర్కొన్నారు. ఆదివారం ఓల్డ్‌మలక్‌పేట అంబేద్కర్ విగ్రహంవద్ద మంద కృష్ణ చిత్రపటానికి ఆయన ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్, చీపురు రాజారావుగౌడ్, సంపత్, శ్రీకాంత్, శ్యాం, జగన్, కమల్‌కిషోర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆర్య వైశ్య సంఘం నాయకుల ధర్నా



నిరసన వెలువెత్తుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** తెలుగు యూనివర్సిటీ పొట్టి శ్రీరాములు పేరును తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వనస్థలిపురం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం కాంప్లెక్స్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్, రాష్ట్ర పొలిటికల్ కమిటీ ఛైర్మన్ చింతల రవికుమార్‌లు మాట్లాడుతూ దేశంకోసం త్యాగం చేసిన మహనీయుల పేర్లను కొన్ని సంస్థలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టడం జరిగిందన్నారు. అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వాపస్ తీసుకోవాలని లేని యెడల నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూరయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వయనాడ్ వరద బాధితుల కోసం కామ్రేడ్ల విరాళాల సేకరణ

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కేరళలోని వయనాద్ వరద బాధితుల సహాయార్థం బాలాపూర్ మండల సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాలాపూర్ చౌరస్తాలో తిరిగి విరాళాలు సేకరించారు. స్థానిక వ్యాపారులకు, ప్రజలకు వరద బాధితుల కష్టాలను వివరించి వారి వద్ద నుండి విరాళాలను సేకరించారు. అయితే సేకరించిన విరాళాలను పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా కేరళ వయనాడ్‌కు పంపనున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సిపిఐ కార్యదరి ్శ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పిచ్చి రాజు, చత్రు నాయక్, అంజయ్య, యాదమ్మ యాదవ్, రమావత్ పాండు నాయక్, నారాయణ, మైసయ్య, శివనాయక్, మల్లేష్, పర్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాలు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న లక్ష్మిప్రసన్న తదితరులు

**వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్ బతుకమ్మకుంటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి ఉదయం అభిషేకం, అలంకరణ అనంతరం పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పించారు. మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న రామ్మోహన్‌గౌడ్, సామ ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని మనీష్‌గౌడ్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌సింగ్, ఎన్.నాగరాజు, కాశీనాథ్, సందీప్‌గౌడ్, అంజన్, బాలరాజ్‌గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బి.యన్.రెడ్డినగర్ డివిజన్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి బ్యాంక్ కాలనీ, పద్మావతి బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ, సాహెబ్ నగర్ బతుకమ్మకుంట, సాహెబ్ నగర్ పోచమ్మ ఎల్లమ్మ టెంపుల్, శ్రీ శ్రీనివాస కాలనీ, విజయపూర్ కాలనీ ఫేస్ 1లో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సీ సెల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది: భగవాన్

**సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని శ్రీశ్రీశ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద వితరణ కమిటీ ఛైర్మన్ భగవాన్ అన్నారు. శ్రీశ్రీశ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్యసందర్భంగా ఆదివారం చంపాపేటలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ భగవాన్ మాట్లాడుతూ గత 15 నెలలుగా ప్రతి అమావాస్య నాడు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, హరిలాల్, రవి ముదిరాజ్, సుశీల్ కుమార్, సంతోష్ లడ్డ, ప్రవీణ్, వెంకటేష్, చింటూ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్‌లో బోనాల ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. చిలుకానగర్ మర్ల మైసమ్మ దేవాలయం, ఆదర్శనగర్, కుమ్మరికుంటలోని పోచమ్మ, శ్రీపెద్దమ్మ దేవాలయం, మజ్జి గౌరమ్మ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో చిలుకానగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించినట్లు తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పలు ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, కె.జగన్, నారాయణరెడ్డి, రామానుజం, రవీందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో మృతి చెందిన అనాథకు అంత్యక్రియలు : గట్టు గిరి

**సరూర్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** నాదర్‌గుల్ మాతృ దేవోభవ అనాధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ మృతి చెందిన ఓ అభాగ్యునికి ఆశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిపి మానవత్వం చాటుకున్నారు. ఇటీవల తీవ్ర గాయాలతో మైలార్ దేవ్ పల్లిలో రోడ్డు పక్కన పడిఉన్న సుమారు 65 సంవత ్సరాల వయస్సు ఉన్న వృదు ్ధడిని మాతృదేవో భవ చేరదీసి ఆశ్రయం కల్పించింది. అయితే ఆదివారం ఉదయం వృద్ధుడు మృతి చెందడంతో స్థానిక నాదర్‌గుల్ కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి మానవతా దృక్పథంతో అంత్యక్రియల ఖర్చులను ఇచ్చి మృతుడి పాడె సైతం మోశాడు. అనంతరం గట్టు గిరి వృద్ధుడికి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## హయత్‌నగర్ డివిజన్‌లో బోనాల ఉత్సవాలు



హయత్‌నగర్‌లోని ఆయలం వద్ద పూజలకు హాజరైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హయత్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** హయత్‌నగర్‌డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో ఆదివారం భోనాల పండుగను కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు ఆయా కాలనీల్లోని ఆలయాల వద్ద అమ్మవారికి భోనాలను సమర్పించారు. డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల ఆలయాల వద్దకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వెళ్లి పూజలు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, నాయకులు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నక్క రవీందర్‌గౌడ్, భాస్కర్‌సాగర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 11వ తేదీన అమ్మవార్ల బోనాల పండుగ



సురేఖ భాస్కర్‌రెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గణేష్‌నేత

**ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలో పోచమ్మ, యల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల గుడి(మూడుగుళ్ళు)వద్ద ఈనెల 10వ తేదీ శనివారం, 11వ తేదీ ఆదివారం రెండు రోజులపాటు శ్రీరేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం, అమ్మవార్లకు బోనాల వేడుక నిర్వహిస్తున్నట్లు బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పున్నా గణేష్‌నేత తెలిపారు. అదే విధంగా శ్రీమైసమ్మ అమ్మవారి ఫలహారబండి ఊరేగింపు ఉత్సవము వివిధ కాలనీల గుండా శ్రీఖిల్లామైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీపీసిసి మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి,సిహెచ్‌ఎంసి మాజీ డిప్యూటీఫ్లోర్‌లీడర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, కాంటెస్టెడ్ ఎంఎల్‌ఏ వై.అమరేందర్‌రెడ్డి, జెడ్‌పిటిసి ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేసి కార్యక్రమంలో పాల్గొనాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి బండి మధుసూదన్‌రావ్, నల్లంకి ధనరాజ్‌గౌడ్, పగిల్ల భూపాల్‌రెడ్డి, తల్లాటి రమేష్‌నేత, సంపత్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

**సైదాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ చేయడం పుణ్యమని అమావాస్య అన్నదాన కమిటీ కన్వీనర్ విజయ్‌నాథ్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్తా అన్నారు. చంపాపేట ఆర్యవైశ్య సంఘం, అమావాస్య అన్నదాన కమిటీల ఆధ్వర్యంలో చంపాపేట మెయిన్ రోడ్డు పక్కన ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ విజయ్‌నాథ్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్తా, సహాయ కార్యదర్శి ఊరె మధుసూధన్, అధ్యక్షుడు ఊరె రవీందర్‌లు మాట్లాడుతూ గత 13 నెలలుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలకుర్తి జగన్ గుప్తా, రేజింతల లక్ష్మినర్సింహాగుప్తా, గుండా విజయ రాములు గుప్తా, కటకం సతీష్ గుప్తా, బెల్దె గురుమూర్తి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్ఐ



స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు

**మలక్‌పేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని సరూర్‌నగర్ ఎస్ఇ కరుణాకర్‌బాబు, చంపాపేట డిఇ సురేష్‌లు పేర్కొన్నారు. చంపాపేట డివిజన్ పవన్‌పురి కాలనీలో విద్యుత్ అధికారులు అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలు పేర్కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ రాజేందర్, ఎఇ విజయ్‌కుమార్, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధుర జ్ఞాపకాలతో మల్లాపూర్ జెడ్‌పి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




పూర్వ విద్యార్థులతో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి, ఉపాధ్యాయులు

**నాచారం,ఆగస్టు 4 ప్రభాతవార్త:** మల్లాపూర్ జిల్లా పరిశత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళనం ఆదివారం మల్లాపూర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మధుర జ్ఞాపకాలతో సందడిగా మారింది. 2008.. 2009 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మెళనంలో కలుసుకొని సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఈ వేడుకకు మాజీ పూర్వ హెచ్‌ఎం, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి హాజరై ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ వేడుకకు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వేడుక ద్వార విద్యార్థులందరు కలుసుకొని ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం ఎంతో మధురమైన అనుభూతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చిక్క నర్సింహ్మ, ఉపాద్యాయులు విమల, దేవి, విద్యార్థులు నాగబాబు, కృష్ణ, మురళి కృష్ణ, అజయ్ కృష్ణ, మణికంఠతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు



మిని శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సుధామాల శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా పుష్పాంజలి, సంకర శ్రీగిరి, నీల మేఘ, వందెశ్రీమాతరం, కృష్ణ జనన శబ్దం, కాళీ రావే, అంజలి స్వరం, ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం, తిల్లాన మొదలైన అంశాలను కళాకారులూ భావిక, శ్రీవిద్య, వెన్నెల, పవిత్ర, లాస్య, అనన్య , శరణ్య, తన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు రేణుక ప్రభాకర్, మాధవిమాల ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు : కార్పొరేటర్ చింతల అరుణ



ఎంపీ ఈటెలకు జ్ఞాపికను అందజేస్తున్న చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల వేడుకలను దర్శనమని మల్కాజ్గిరి పార్లమెంట్ సబ్యుడు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. నాగోల్ గ్రామంలో ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్ ఆహ్వానం మేరకు ఆదివారం ఈటెల రాజేందర్ బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరై పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఈటెలను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సుభిక్షంగా కురవాలని, ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారి కృప అందరిపై చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, ప్రేమమహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్ విజయరంగకు ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం : ఘట్టమనేని బాబురావు




విజయరంగకు అవార్డు అందజేస్తున్న ఘట్టమనేని బాబురావు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ తెలంగాణ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో ప్రతిభగల వారికి లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అవార్డ్ ఆఫ్ మెరిట్ అందజేశారు. ఈ అవార్డును లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, మాజీ డైరెక్టర్ రుమాండ్ల సునీల్‌కుమార్, మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ తీగల మోహన్‌రావు, డిస్టిక్ గవర్నర్ వేమూరి లక్ష్మీ, నగేష్, అమర్నాథ్, ఎం.విజయలక్ష్మిలు ఆదివారం జిల్లా లయన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగకు మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా విజయరంగ మాట్లాడుతూ ఈ అవార్డు నాలో మరింత బాధ్యతను పెంచిందని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

**ఎల్.బి.నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ పరిధిలో ఆమావాస్య సందర్భంగా ఆదివారం ఆర్కేపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశంగుప్త, డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొద్దుటూరి శ్రీనివాస్‌గుప్త, ప్రధానకార్యదర్శి మాడిశెట్టి నాగేంద్రయ్యగుప్త, జిగిని రమేష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మిసుబ్రహ్మణ్యం, కార్యదర్శి పూరే శ్రవణ్‌కుమార్‌గుప్త, కోశాధికారి ఆరవేటి వేణుమాధవ్‌గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల బాలశ్యామ్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి సీపీఐ పార్టీకి గుండెకాయలాంటిది : ముత్యాల యాదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాల యాదిరెడ్డి

**హయత్‌నగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రజానాట్యమండలి సీపీఐ పార్టీకి గుండెకాయ లాంటిదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళాకారులు ముందున్నారని ప్రజానాట్యమండలి నిర్మాణ బాధ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేణుగోపాలచారి అన్నారు. సంఘం అబ్దుల్లాపూర్‌మెట్ మండల నిర్మాణ మహాసభ ఆదివారం రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2 లోని సీపీఐ కార్యాలయంలో జరిగింది. ప్రజా పోరాటాలలో కళాకారులు ఆటపాటలతో, కళారూపాలతో ప్రజలను చైతన్య పరిచాలని సూచించారు. ఆగస్టు 7న రవీంద్రభారతిలో జరిగే ప్రజాకలల పండుగ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు పాల్గొని కళారూపాలను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజానట్యమండలి కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు, ఇన్సురెన్సు కార్డులు అందించాలని, వృద్ధాప్య ఫింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో రవీంద్ర భారతి లాగా ఆడిటోరియం నిర్మించాలని, తెలంగాణ కలలైన యక్షగానం, భాగవతం, వృత్తికలలను అంతరించిపోకుండా ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీకిరాల శేఖర్, ఉపాధ్యక్షులు రానింగు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు రాము, సహాయ కార్యదర్శిగా దాసరి భాస్కర్, కోశాధికారిగా పగడాల మహేందర్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.